ChimataMusic.com
Patha Patala Parnasala

# తెలిసిందిలే.. తెలిసిందిలే.. నెలరాజ నీ రూపు తెలిసిందిలే

చిత్రం: రాముడు-భీముడు (1964)

పాడినవారు: ఘంటసాల, సుశీల

సంగీతం: పెండ్యాల నాగేశ్వరరావు

గీత రచయిత: సి. నారాయణ రెడ్డి

---

పల్లవి:

తెలిసిందిలే.. తెలిసిందిలే.. నెలరాజ నీ రూపు తెలిసిందిలే

తెలిసిందిలే.. తెలిసిందిలే.. నెలరాజ నీ రూపు తెలిసిందిలే

చరణం 1:

చలిగాలి రమ్మనుచు పిలిచిందిలే.. చెలి చూపు నీ పైన నిలిచిందిలే

చలిగాలి రమ్మనుచు పిలిచిందిలే.. చెలి చూపు నీ పైన నిలిచిందిలే

ChimataMusic.com
Patha Patala Parnasala

ఏముందిలే.. ఇపుడేముందిలే

ఏముందిలే.. ఇపుడేముందిలే

మురిపించు కాలమ్ము ముందుందిలే.. నీ ముందుందిలే

తెలిసిందిలే.. తెలిసిందిలే.. నెలరాజ నీ రూపు తెలిసిందిలే

చరణం 2:

వరహాల చిరునవ్వు కురిపించవా.. పరువాల రాగాలు పలికించవా..

ఆఆ ఆ.. ఓఓఓ.. ఆ ఆ ఆ ఆ

వరహాల చిరునవ్వు కురిపించవా.. పరువాల రాగాలు పలికించవా

అవునందునా..కాదందునా

అవునందునా..కాదందునా

అయ్యారే విధిలీల అనుకొందునా.. అనుకొందునా

తెలిసిందిలే.. తెలిసిందిలే.. నెలరాజ నీ రూపు తెలిసిందిలే

చరణం 3:

సొగసైన కనులేమో నాకున్నవి.. చురుకైన మనసేమో నీకున్నది

సొగసైన కనులేమో నాకున్నవి.. చురుకైన మనసేమో నీకున్నది

కనులేమిటో.. ఆ కథ ఏమిటో

కనులేమిటో.. ఆ కథ ఏమిటో

శృతిమించి రాగాన పడనున్నది.. పడుతున్నది

ఆ ఆ ఆ ఆ ఆ ఆ ఆ ఆ ఆ ఆ ఆ ఆ ఆ ఆ

తెలిసిందిలే.. తెలిసిందిలే.. నెలరాజ నీ రూపు తెలిసిందిలే

ChimataMusic.com
Patha Patala Parnasala